# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేస్తాం
- అభివృద్ధి జరగాలంటే వంశీ చందర్ రెడ్డిని గెలిపించాలి
- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులా పని చేయాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి



చిన్న చింతకుంట మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని డిసిసి జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బంద్రవల్లి, లాల్ కోట, ఫర్దిపూర్. నెల్లికొండి. సీతారాంపేట. ఉంద్యాల. అల్లిపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గ్రామాలలో ఉన్న ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆగస్టు 15 నాటికి ఏకకాలంలో రైతులకు రుణమాఫీ అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులు బాగుపడతాయని కాంగ్రెస్ కార్యకర్త బూతు స్థాయిలో కష్టపడి పార్టీని గల్లి నుంచి ఢిల్లీ వరకు మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు గత ప్రభుత్వం అసమర్థత వల్ల లాభాలలో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణ గా చేసి కాలి బిందె చేతికిచ్చి వెళ్లారని అన్నారు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు పాలమూరు ముద్దుబిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓడించాలని ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాన్ని మనం తిప్పి కొట్టి వాళ్లకి బుద్ధి చెప్పాలంటే మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి నీ గెలిపించాలని ఆయన కోరారు.అనంతరం పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జడ్పీ చైర్ పర్సన్ . స్వర్ణ సుధాకర్ రెడ్డి టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు ఎ. పి.మిథున్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి అప్పంపల్లి . ముచ్చింతల. విండో అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి. ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ మొగిల న్న మండల కాంగ్రెస్ నాయకులు పర్దిపూర్ వెంకటేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు బురానప్ప. బండర్ పల్లి వెంకటేష్ నాయకులు సుధాకర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి దామోదర్ మాజీ సర్పంచ్. వెంకటేష్. ఎండి. గౌస్ ఎంపిటిసి. లక్ష్మన్న గ్రామ అధ్యక్షుడు మోహన్. దామోదర్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రానికి ఈ నెల 10వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్ పి జి అధికారులు డి ఐ జి జియా కుమార్, ఏఎస్పి ప్రవీణ్ నౌటీయల్ లు జిల్లా కేంద్రంలోని ఎర్రమన్ను గుట్ట దగ్గర ఏలిప్యాడ్ స్థలాలన్ని మంగళవారం పరిశీలించి, అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ అధికారులతో పాటు బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. మీటింగ్ స్థలంలో బారికెడ్స్ ఏర్పాటు, వివిఐపి, విఐపి గ్యాలరీ లను, మీడియా పాయింట్ వద్ద భారీ కెడ్స్ ఏర్పాటు, పబ్లిక్ ఎంట్రన్స్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మీటింగ్ రోజు ఎలాంటి ట్రాఫిక్ ఇబంధులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. పార్కింగ్ స్థలాలను పరిశీలించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ప్రటీష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు ఎస్ పి జి పోలీసులు, డిఎస్పీ ఎన్ లింగయ్య, బి సి ఆర్ బి డీఎస్పీ మహేష్, ఆర్డీవో మధు మోహన్, బీజేపీ నేతలు నాగురావు నమాజీ, రథాంగ్ పాండురంగారెడ్డి, పడకుల శ్రీనివాసులు, సిఐ శివ శంకర్, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
17వ వసంతంలోకి
బుధవారం 8 మే 2024 పేజీలు 08

# ప్రజలు మరోసారి మోడీని కోరుకుంటున్నారు

- పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా బిజెపి ముందుకు సాగుతుందిలి
- పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు గెలవడం ఖాయం
- కేంద్ర సమాచార శాఖ మంత్రి ఎల్ మురుగన్



బిజినాపల్లి మేజర్ న్యూస్ : భారతదేశ ప్రజలు మరోసారి పీఎం గా నరేంద్ర మోడీ ఉండాలని కోరుకుంటున్నారని వారి ఆకాంక్ష మేరకే కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర సమాచార శాఖ మంత్రి అన్నారు మంగళవారం మండల కేంద్రానికి చెందిన శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు రఘుబాబు టిఆర్ఎస్ పార్టీ వీడి బిజెపి పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మీడియా ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎలాగైతే కోరుకుంటున్నారో నాగర్కర్నూల్ ప్రజలు సైతం యువ నేత భరత్ ప్రసాద్ ను ఎంపీగా కోరు కుం టున్నారని ఆయన విజయంలో చాలా మంది ఉత్సాహంగా పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఇది చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు పదేళ్ల నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఉచితంగా ఐదు కేజీల బియ్యంతో పాటు ఉజ్వల పథకం కింద వంటగ్యాస్ ఇవ్వడం మరుగుదొడ్లు నిర్మించడం వంటివి ఎన్నో పథకాలు బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిందని పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని మూడు నెలల క్రితం రేవంత్ రెడ్డి ఎంక్వయిరీ చేయిస్తానని ప్రజల బాలు పలికి నేటికీ పట్టించుకోవడంలేదని విమర్శించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం హైవే లైన్ ఏర్పాటుతోపాటు రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు నాగర్ కర్నూల్ ప్రజలు బిజెపి పార్టీకి ఓట్లు వేసి భరత్ కుమార్ ను ఎంపీగా గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ నిడనూరు దిలీపాచారి మండల అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య నారాయణ చారి దోమ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అచ్చంపేటకు కేటీఆర్ రాక

- రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి -నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి( మే 7): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డైనమిక్ హీరో కేటీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే రోడ్ షో కార్యక్రమంలో పాల్గొంటారని బుధవారం నిర్వహించే రోడ్ షో కార్యక్రమానికి అచ్చంపేట నియోజ కవర్గంలోని అన్ని మండలాల అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు మంగళవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా హాజరవుతారని, అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, నాయకులు శంకర్ మాదిగ, కుత్బుద్దీన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికల అధికారులు



నారాయణ పేట మేజర్ న్యూస్ :మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధి లోని నారాయణ పేట జిల్లాలోని నారాయణ పేట మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల కు సంబందించిసూక్ష్మ పరిశీలకుల, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా,రిటర్నింగ్ అధికారి జి. రవినాయక్ ,నారాయణ పేట జిల్లా ఎన్నికలఅధికారి కోయ శ్రీ హర్ష ల ఆధ్వర్యం లో మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లో నిర్వహించారురెండునియోజకవర్గాలలో 156 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు గాను రిజర్వు తో కలుపుకొని 171 మంది సూక్ష్మ పరిశీలకులను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయించారు. ఈ ర్యాండమైజేషన్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శివేంద్ర ప్రతాప్, డి. ఐ .ఓ సత్యనారాయణ మూర్తి, నారాయణపేట, ఎల్.డి.ఎం.విజయ్,తదితరులు పాల్గొన్నారు.మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణాఎన్నికల నిబంధనల మేరకు సూక్ష్మ పరిశీలకులు విధులు నిర్వహించాలని, మే 13న నిర్వహించే లోక్ సభ ఎన్నికల పోలింగ్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని సమావేశ మందిరంలో ఎన్నికల విధులు, బాధ్యతలపై మక్తల్, నారాయణ పేట, అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంది%శీ%చి ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ రోజు ఎన్నికల సంఘం నియమావళిని ఎవరైన అతిక్రమిస్తున్నారా అనేది పరిశీలించాలన్నారు. క్రిటికల్ సమస్య తలెత్తినప్పుడు, వెంటనే, నేరుగా నాకు ఫోన్ లేదా మెస్సేజ్ ద్వారా సమాచారాన్ని, చేరావేయాలన్నారు.మాక్ పోల్ నిర్వహణ, పరిశీలించాలని చెప్పారు. పోలింగ్ ప్రక్రియసజావుగా సాగుతోందా, లేదా, ఎక్కడైనా సమస్యలు ఉన్నాయా తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ రోజున పరిశీలించిన అంశాలను వారికి ఇచ్చిన ఫార్మాట్లో నింపి పరిశీలకుడికి అందజేయాలని చెప్పారు. సూక్ష్మ పరిశీలకుల నివేదికల ఆధారంగానే కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు ఆధారపడి ఉంటాయని వెల్లడించారు. ప్రతి పోలింగ్ స్టేషనలలో వెబ్కాస్టింగ్, ద్వారా పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శివేంద్ర ప్రతాప్, నారాయణపేట, జిల్లా కలెక్టర్, కోయ శ్రీ హర్ష, నారాయణపేట, ఎల్. డి. ఎం. విజయ్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**బీఎస్పీ నాయకులతో పాటు పలువురు బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక**

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



ఊర్కొండ, మేజర్ న్యూస్: మండలంలోని మాధారం, ఊర్కొండపేట గ్రామాలకు చెందిన పలువురు బీఎస్పీ, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి అవుతుందని ఆయన పేర్కొన్నారు.చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ హుస్సేన్, బాల గౌడ్, రాజేశ్వర్ జీ, గోపాల శ్రీశైలం, కృష్ణ, కుమార్, వేముల హుస్సేన్, జంగిటి ఆంజనేయులు, మొండేళ్ల ఆంజనేయులు, ఎడ్ల మల్లేష్, పోలే ఆంజనేయులు, ఎడ్ల ప్రశాంత్, కొండేటి భాస్కర్, మన్న పెద్ద జంగయ్య, కొండ అశోక్, మొండేళ్ల శ్రీశైలంతదితరులు ఉన్నారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, ఆలయం మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మొండేళ్ల అశోక్,నాయకులు డా.మొండేళ్ల రాజేష్, రాజు, సూరిగౌడ్, మల్లికార్జున్, ఖాజా, కిష్టయ్య, అర్జున్తదితరులు ఉన్నారు.

# దోనూరు అనన్యా రెడ్డికి ఘనంగా సన్మానం





మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో పాలమూరు రెడ్డి సేవా సమితి, ఉమ్మడి మహబూబునగర్ జిల్లా ఆధ్వర్యంలో సమితి అధ్యక్షుడు తూము ఇంద్రసేనా రెడ్డి అధ్యక్షతన సివిల్ సర్వీసెస్ – 2023 ఆల్ ఇండియా 3 వ ర్యాంకు సాధించిన దోనూరు అనన్యా రెడ్డి కి ఘనంగా సన్మానము జరిగినది. ఈ కార్యక్రమానికి అతిథిలుగా విచ్చేసిన న్యాయవాది వి. మనోహర్ రెడ్డి, మద్ది అనంత రెడ్డి, బుర్రి వెంకట్రామ రెడ్డి, పోతుల రాఘవ రెడ్డి, కొత్త బసి రెడ్డి, పొద్దుటూరి ఎల్లా రెడ్డి, జి.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మాయి సాధించిన ఈ విజయాన్ని పొగుడుతూ ఇక ముందు విధి నిర్వహణలో ఎలాంటి వత్తిళ్లకు లొంగకుండా న్యాయానికి, ధర్మానికి, చట్టానికి లోబడి విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకొని సొంత జిల్లా పేరును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహ రెడ్డి, సహాధ్యక్షుడు పసుల ధనంజయ రెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్ రెడ్డి, ప్రతినిధులు కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల నారాయణ్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు తలకంటి నారాయణ్ రెడ్డి, గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటరాజా రెడ్డి, పత్రిక సంపాదకులు పట్లోళ్ల లక్ష్మా రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు మల్లు సరస్వతి, కార్యదర్శి స్వరూప, శోభ, అనిత, వంశీలత, వరలక్ష్మి, సుధా రామ్మోహన్ రెడ్డి, హేమలత తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల, నియోజక వర్గాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా సన్మానం చేసినారు.

# ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునెందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్ సూచించారుమంగళ వారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.అర్.ప్రభుత్వ మ హిళాడిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసిన సిస్టం లేదా ల్యాప్ టాప్ ఆధారంగా ఎపిక్ ను పరిశీలించి ఓటు వేసే గది ఇతర వివరాలను ఓటు వేయడానికి వచ్చిన ఉద్యోగికి స్పష్టంగా తెలియజేపాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు.

## పార్లమెంటు ఎన్నికలపరిశీలకులుగా షేవ్వంగ్ గ్యాచో బ్యూటీయ

నారాయణ పేట మేజర్ న్యూస్ : సూక్ష్మ పరిశీలకుల, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచోభూటియా,రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ నేతృత్వం లో నిర్వహించారుమహబూబ్ నగర్ జరుగనున్న లోక్ సభ ఎన్నికలలో, నారాయణ పేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి, రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి సూక్ష్మ పరిశీలకుల బృందాలను కేటాయించారుమంగళ వారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ నేతృత్వంలో ఎన్. ఐ. సి.సాఫ్ట్ వేర్ ద్వారా సూక్ష్మ పరిశీలకుల రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి. ఐ .ఓ సత్యనారాయణ మూర్తి, మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి ప్రవీణ్, ఎల్.డి.ఎం. భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# రాజాపూర్‌లో తాగునీటి సమస్యకై రోడ్డెక్కిన గ్రామస్తులు

## స్పందించి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



రాజాపూర్, మేజర్ న్యూస్ : రాజాపూర్ మండల కేంద్రంలోని 3వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్య విషయమై మంగళవారం ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు.ఎస్సీ కాలనీలోని మైసమ్మ ఆలయం సమీపంలో ఉన్న భగీరథ నీటి ట్యాంకు నుంచి తమకు నీరు సక్రమంగా రావడంలేదని, ఎవరికి విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆ వార్డు సభ్యులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.రాజాపూర్ మండల కేంద్రంలో నీటి సమస్యను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మచ్చేందర్, గ్రామ కార్యదర్శి గోపాల్ నాయక్ సమక్షంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ప్రతిభ పాఠశాల సమీపంలో గల మిషన్ భగీరథ ట్యాంకు నుంచి మూడో వార్డుకు ఓ పైపులైనును ఏర్పాటు చేశారు. నీటి సమస్యకు పరిష్కరించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి, మండల అధికారులకు ఆ వార్డు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మార్కెట్ కు తెచ్చిన వరి ధాన్యం కొందరిది తడవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి సందర్శించారు. తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో పాటు అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలకుధాన్యంపై తార్పాల్ కప్పినప్పటికి అదృష్టవషత్తు ఆరు బయట ఆరబోసిన కొద్ది పాటి వరి ధాన్యం తడిసిందని ఆయన చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా అదే మినిమం సపోర్ట్ ప్రైస్ తోనా కొనేవిధంగా మార్కెట్ సెక్రటరీ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తో మాట్లాడడం జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని మొత్తం కొనాలని కెసిపి సెంటర్ల ద్వారా కూడా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలం అనే అలసత్వం ఉండకూడదని అటు అధికారులు కానీ, రైతులు కానీ తగు విధంగా ప్రాథమిక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మార్కెట్ లో నిత్యం జరుగుతున్న క్రయ విక్రయాల మీద దృష్టి సారిస్తున్నామని, అటు రైతులు, రైస్ మిల్లర్స్ ఎవ్వరూ నష్టపోకుండా తగు విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 23 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనడం జరిగిందని, ఇంకా వారం రోజుల సమయంలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మన మహబూబ్ నగర్ మార్కెట్ ద్వారా రికార్డ్ స్థాయిలో ధాన్యం క్రయవిక్రయాలు జరిగినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఐదు ఎకరాల భూమి ఉన్న రైతుల కు రైతుల బంధు డబ్బులు గత మూడు నాలుగు రోజులనుండి పడ్డాయని , రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోగా చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ కృష్ణయ్య, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోంది

## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు . మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఎండి రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్లు కేంద్రంలో పదవిలో ఉన్న బిజెపి, పదేళ్లు రాష్ట్రంలో పాలనలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు కేవలం అబద్ధపు హామీలతో పబ్బం గడుపుకున్నారే తప్పా నిరుపేదల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఇలాంటి అబద్ధపు పార్టీలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంపు, 500 లకే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా లాంటి పథకాలను అమలు చేశామని ఆయన అన్నారు. రైతు భరోసా పంట సహాయం తో పాటు ఆగస్టు 15 నాటికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అమలవుతోందని ఆయన అన్నారు. ఎంపీ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపడతామని ఆయన అన్నారు. రానున్న ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ,నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేను ప్రతి నిరుపేద కుటుంబానికి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. 12% రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేసిన పార్టీలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, వైస్ చైర్మన్ ఖలీద్ సైసుర్ల, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు నక్క రాములు, సత్యం సాగర్, ఎల్ఐసి కృష్ణ, బ్రహ్మం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాసు గౌడ్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ అరుణ్ 16వ వర్ధంతి సభ



మదనాపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బి అరుణ్ 16 వ వర్ధంతి సభను జరుపుకున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి ఎం వెంకట్ రాములు తెలిపారు. అరుణ్ స్మారక స్థూపానికి సిపిఎం మండల నాయకులు చీర్ల ప్రసాద్, బడికిని విష్ణు, చిరంజీవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... అరుణ్ గతంలో సిపిఎం పార్టీ నుండి పోటీ చేసి 1వ వార్డు మెంబర్ గా ఎన్నికై సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా పనిచేసి ప్రజా సమస్యలపైన నిరంతర ఉద్యమాలు చేసి గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అరుణ్ ముందుండి పని చేశారని వారు గుర్తు చేసుకున్నారు. చిన్న వయసులో అమరుడైనందుకు పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలు సాధిస్తామని పార్టీని ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కే.వెంకటేష్ ,కే. చెన్నయ్య ,మొగిలి సత్యన్న, మనివర్ధన్ ,మాసన్న, భీ.మన్యం, కే.మన్యం,నారాయణ, హమాలి సంఘం నాయకులు బి.శ్రీనివాసులు, బి.కే .చెన్నయ్య, పి. బాలకృష్ణ, పి. వెంకటేష్, కే. ఆంజనేయులు,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న బహిరంగ సభను విజయవంతం చేయాలి



వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వనపర్తి పాలిటెక్నిక్ గ్రౌండ్ మైదానంలో బహిరంగ సభకు హాజరు కానున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. మంగళవారం శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూతు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 11వ తేదీన జరగబోయే బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని, బిజెపి నాయకులు కార్యకర్తలకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... ఈనెల 13వ తేదీన కమలం గుర్తుకు ఓటు వేసి నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురం రాయన్న సాగర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజశేఖర్ గౌడ్, మోహన్ సాగర్ ,విక్రం ,విజయ్ కుమార్, తిరుమలేష్, ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# లింగాలలో పిడుగు పడి ఆవు మృతి



లింగాల,మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లింగాల శివారులో సోమవారం మద్య రాత్రి మొదలు మంగళవారం తెల్లవారుజామున వరకు ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పిడుగుపడి అదే గ్రామానికి పునాదిరి బుజ్జయ్య కు చెందిన ఆవు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. ప్రతి రోజు మాదిరిగా ఆవును వ్యవసాయ పొలంలో చెట్టుకు కట్టెసి తాము ఇంటికి వచ్చామని సొమవారం మద్య రాత్రి ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కురిసిన వర్షంతో పాటు అంతలోనే పెద్ద శబ్దంతో పడిన పిడుగువల్ల ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. ఈ ఆవు విలువ సుమారు 80 వేల వరకు ఉంటుందని,ఆవు కోల్పోవడంతో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబం ఇబ్బందుల పాలు అయిందని బాధితులు బోరున విలపించారు. ప్రభుత్వపరంగా తగిన ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# ప్రజా పాలనలో ప్రజలే పాలకులు

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి -రైతుబంధు జమ చేసిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**-ప్రతి హామీ అమలు చేసి ప్రజల గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి సుస్థిర స్థానం -కందనూలు ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు తథ్యం**



బిజినేపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రజలే పాలకులని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ మండల నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఎన్నికల కోడ్ తో మిగిలిపోయిన రైతుల ఖాతాల్లో సోమవారం రాత్రి రైతు భరోసా (రైతుబంధు ) నగదును సీఎం రేవంత్ రెడ్డి జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి వెళ్ళిన బీఆర్ఎస్ ప్రభుత్వం తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని తప్పుడు ఆరోపణలు చేసిన వారికి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్రంలో, కేంద్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిందేమీ లేదని, కేవలం ప్రజా ధనాన్ని ఇష్టానుసారం దోచుకొని కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. గ్రామాలకు వచ్చే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మితే గోసపడుతామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవం త్ రెడ్డి అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి 3లక్షల ఓట్ల మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, ఎంపీటీసీ శ్రీశైలం, కర్నాటి తిరుపతయ్య, గంగనమోని తిరుపతయ్య, గోవింద్ నాయక్, భగవంత్ గౌడ్, కత్తె ఈశ్వర్, ముక్తార్, మొల్గర రాములు, వెంకటేష్ గౌడ్, అజీజ్, శ్రీనివాస్ గౌడ్, పిట్టల బుచ్చన్న, వంగ వినిత్ గౌడ్, పులేందర్ తదితరులు ఉన్నారు.

# బాల బాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి





మక్తల్, మేజర్ న్యూస్: మే 7 అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ మండల పరిధిలోని కర్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న ఖో ఖో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడలలో శిక్షణ పొందుతున్న 100 మంది బాల బాలికలు ఖో ఖో కోచ్, పి ఈ టి బి.రూప ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహాభాగ్యం ,ఆటలాడండి ఆరోగ్యంగా ఉండండి, వందేమాతరం, భారత్ మాతాకీ జై అను నినాదాలు ఇస్తూ గ్రామ పురవీధుల గుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించినట్లు పిఈటి బి.రూప తెలిపారు. అనంతరము పాఠశాలలో జరిగిన సమావేశంలో బి.గోపాల్ మాట్లాడుతూ ప్రపంచ అథిలేటిక్స్ దినోత్సవాన్ని 17 జులై 1912లో మొనకో దేశంలో అప్పటి అధ్యక్షుడు ఫీమో నెబియే లో ప్రారంభించారని తరువాత 1996 మే 7 నుండి అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము అన్ని దేశాలు జరుపుకోవాలని ఫిట్నెస్, ఆరోగ్యం, క్రీడల ప్రాముఖ్యత యువకులలో అథిలేటిసిజం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని, అథ్లెటిక్స్ ఫర్ ఏ బెటర్ వరల్డ్ అని బి.గోపాలం తెలుపుతూ, బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, జాతీయ స్థాయికి ఎదగాలని, క్రీడల వలన మానసిక ఉల్లాసం ,శారీరక దృఢత్వం ,ఎముకలు, కండరాలు గట్టిపడుతాయని, సమాజంలో గౌరవం ఉంటుందని, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతుందని, క్రీడల కొరకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కోచ్ పి ఈ టి బి. రూప, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి. గోపాలం కార్యదర్శి అమ్రేష్, పీఈటీలు అనిత ,స్వప్న ,జయమ్మ, జాతీయస్థాయి క్రీడాకారులు వందమంది బాలబాలికలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రామన్న పల్లి తాండ మాజీ సర్పంచ్ చక్రవర్తి

## ఖాజీపూర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ



కోయిలకొండ మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో రామన్నపల్లి తండా మాజీ సర్పంచ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఖాజీపూర్ గ్రామపంచాయతీలో ఉన్న భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ,మహిళలు గ్రామం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి. రవి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండారెడ్డి, రాజా రఘుపతి రెడ్డి, రామస్వామి , ఖాజీపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర ప్లాంటు వేరే ప్రాంతానికి పోనివ్వకుండా అపండి



నవాబ్ పేట మేజర్ న్యూస్: నవాబ్ పేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అక్షయ పాత్ర ప్లాంటు వేరే ప్రాంతానికి పోనివ్వకుండా ఇక్కడ ఉండేవిధంగా చూడాలని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి ఆ కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడం ద్వారా నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు అక్షయ పాత్ర ప్లాంటు లో పని చేసే కార్మికులు పని కోల్పోతున్నారు. అక్కడ పని చేసే కార్మికుల కుటుంబ సభ్యుల ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది అని ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ ప్లాంటు వేరే ప్రాంతానికి పోనివ్వకుండా ఇక్కడ ఉండేవిధంగా చూడాలని ఎంఎల్ఏ ను వినతి పత్రాన్ని అందజేశారు.

# మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండల కేంద్రంలోని రేకులం పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ స్వామి మరియు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాంత్ రెడ్డి, వీరితోపాటు 40 మంది ముఖ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, కాంతు రెడ్డి, స్వామి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం...



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం వెల్జాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నరేష్, పరశు రాములు కుటుంబాలను ఆదుకొని వారికి అండగా ఉంటామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు, మృతుల కుటుంబాలకు తక్షణ సాయంగా ఎమ్మెల్యే తరపున అందజేశారు, భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉండటమే గాక, వారి పిల్లల చదువులను కొనసాగించేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు, కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించారు, మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మనోధైర్యం కల్పించారు, కాంగ్రెస్ పార్టీ తరపున మృతుల కుటుంబాలను ఆదుకునేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు, కల్వకుర్తి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఇందిరా శోభన్, భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, సంజీవ్ కుమార్, గిరి పర్వతాలు, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## అధ్యాపకుడు వెంకటయ్య కు ఆర్థిక సాయం..



వెల్దండ : మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ప్రైవేటు అధ్యాపకుడు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగోలేక ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ , సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ మంగళవారం రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి తన వంతు సహకారం అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయక్ , నాయకులు రాజు నాయక్, హనుమంతు , శ్రీను , మల్లేష్ , నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## - సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం రాములు



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : 2001 నుండి టిఆర్ఎస్ లో విద్యార్థి దశ నుంచి పనిచేసే పార్టీకి అనుబంధంగా ప్రైవేటు ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసి ఎంతో సేవ చేసిన గంధం రాములు వారి బృందానికి కేసీఆర్ మొండి చేయి చూపడం వలన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తున్న సందర్భంలో గంధం రాములు వారి టీం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంధం రాములు మాట్లాడుతూ.... ఉద్యమకారులను పార్టీ కోసం 21 ఏళ్ల నుండి పని చేసిన నాయకులను, కార్యకర్తలను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. పార్టీ లో ఉన్న ఉద్యమకారులను ,కార్యకర్తలకు ఎంతో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరి నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా గెలిచినా ప్రజాక్షేత్రం లోనే ఉంటాము : నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి జడ్పీటీసీ



అడ్డాకుల అడ్డాకుల, మే 7, మేజర్ న్యూస్ : ప్రజాక్షేత్రం లో గెలుపు, ఓటమిలు సహజమని, అధికారం ఉన్నా లేకున్నా, ఎల్లపుడు ప్రజల మధ్యలోనే ఉంటా ము అని అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మంగ ళవారం మేజర్ న్యూస్ తో జడ్పీటీసీ ఎన్.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్ల అభివృద్ధి సంక్షేమ పాలనకు మద్దతు తెలిపి, మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి, మరియు, నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపు నకు కుడా, ప్రతి బిఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచెయ్యాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహబూబ్నగర్ బిఆర్ఎస్ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థి తరపున ప్రతి రోజు, గ్రామ గ్రామ ప్రచారం నిర్వహిస్తున్నాం అని ఎన్.రాజశేఖర్ రెడ్డి అన్నారు. అబద్దపు హామీలతో ప్రలోబాలకు గురి చేసి, అధికారం చేపట్టి గడిచిన అయిదు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను పూర్తి చెయ్యలేదని, కెసిఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా అడ్డుకునేందుకు ఇదంతా చేస్తున్నారని ఎన్.రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యం లో గెలుపు, ఓటమి లు సహజమైన విషయాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రహించాలని ఎన్.రాజశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దైర్యం చెప్పారు. మన అందరికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజల సహకారం కుడా తోడవుతుందని విషయాన్ని గుర్తించుకోవాలని కోరారు. ప్రజల తీర్పును మనమందరం గౌరవించాలని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల కోసం, ప్రజాక్షేత్రం లోనే ఉంటూ పార్టీ శ్రేణులకు, ప్రజల పక్షాన నా వంతుగా పనిచేస్తానని అన్నారు. ఏరోజు కుడా బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేను కానీ ప్రజా సంక్షేమాన్ని విస్మరించలేదని, నా పరిధిలో ఉన్నంత మేరకు, ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశం తో పనిచేశానని, అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చాలనే దృఢ సంకల్పంతో సేవ చేశానని గుర్తు చేశారు. ప్రజలు కుడా మనం చేసిన సేవని మర్చిపోరని, లబ్ది పొందిన ప్రజలంతా మనల్ని ఎప్పుడు ఆశీర్వదిస్తూనే ఉంటారని మన మందరం గుర్తించుకోవాలని కోరారు. స్నేహపూరిత వాతావరణం లో రాజకీయలు కొనసాగాలని, ఆదర్శ వంతమైన రాజకీ యలు చేసి ప్రజలకు సేవ చేసేందుకు మరింత దగ్గర అవ్వాలని పార్టీ కార్య కర్తలకు పిలుపు నిచ్చారు. పార్టీకి మనమందరం అండగా ఉంటే, మనకు కుడా పార్టీ అండ దండంగా నిలుస్తుంది అని ఎన్.రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు, ఓటమిలు సహజమని తీర్పు ని దీటుగా ఎదురుకునేందుకు సిద్ధంగా ఉండాలని, రేపు జరగబోయే 13 న, మన్నే శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి, మరియు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ పార్లమెంట్ అభ్యర్థి కొరకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రెండు స్థానల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికులుగా పని చెయ్యాలని, ఎన్నికలకు ఒక్క వారం మాత్రమే టైం ఉంది కనుక, తప్పక కారు గుర్తు పై మీ అమూల్యమైనా ఓటు వేసి, ఆశీర్వదించాలని, బ్యాలెట్ నమూనాలో క్రమసంఖ్య మూడు పై నొక్కి కారు గుర్తు కు ఓటు వేసి, అత్యధిక మెజారిటీ తో కెసిఆర్ కు గిఫ్ట్ గా ఇవ్వాలని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు

## రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి : విశ్రాంత పిఈటి బి.గోపాలం





మక్తల్, మేజర్ న్యూస్: మే 7 ప్రపంచ అథిలేటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ మండల పరిధిలోని చిన్న గోపులాపూర్ గ్రామంలో ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిబిరంలో పాల్గొంటున్న 40 మంది బాలబాలికలు కోచ్ పిఈ టి జయమ్మ ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంతంలోని యువకుల్లో, బాలబాలికల్లో క్రీడల ప్రాముఖ్యతను తెలియజేయుటకు, అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నదని వాటిని 16 సంవత్సరాల లోపు బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని క్రీడలలో కోచ్ ద్వారా మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని బి.గోపాలం తెలిపారు. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ సందర్భంగా భారతదేశ క్రీడాకారులకు న్యాయం జరగాలని, పాఠశాలలలో నిర్బంధ ప్రాథమిక క్రీడా విధానాన్ని ప్రవేశపెట్టాలని ,అథ్లెటిక్స్ అంటే పరుగులు ,ఎగరడము, దుకండము ,విసిరివేయడం నడక, ఇవన్నీ క్రీడా సమూహమని ,వీటికి ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ పి ఈ టి జయమ్మ ,అమ్రేష్, స్వప్న, అనిత, 40 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలు

### - బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి



పెద్దమందడి, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని అల్వాల గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి పడిన పిడుగుపాటుకు గ్రామానికి చెందిన టంకరి రమేష్ కు చెందిన 20 గొర్రెలు, బుడ్డన్నకు చెందిన 35 గొర్రెలు మృత్యువాతకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పరామర్శించారు. గ్రామానికి చెందిన రమేష్ ,బుడ్డన్నలు వారి గొర్రెల మందను ఒకే చోట ఆపారు. ఈ క్రమంలో రాత్రి పడ్డ పిడుగుపాటుకు దాదాపు ఆరున్నర లక్షల విలువ గల 65 గొర్రెలు మృతి చెందాయని వారు బాధితుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గొర్రెలు చనిపోయిన కుటుంబాలకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం తరపున రావలసిన సహాయ సహకారాలు అందజేసేందుకు కృషి చేస్తామని ఆయన బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, జగత్ పల్లి గట్టు యాదవ్, మంగంపల్లి వెంకట్రామ్ రెడ్డి, అల్వాల, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, కే వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నమందడి ఉప సర్పంచ్ డి శ్రీనివాసులు, రాఘవేంద్ర శెట్టి, మంగంపల్లి, హనుమంతు నాయక్, సుదర్శన్, జి వెంకటరామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎం చంద్రశేఖర్ రెడ్డి, కే వెంకటరెడ్డి, మైబూస్, రామకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గేదె మృతి



పానగల్ (మేజర్ న్యూస్ ):- మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన సంగణమోని కృష్ణయ్య అనే రైతుకు చెందిన గేదె మంగళవారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి తీసిన ఈదురుగాలులకు పొలంలో విద్యుత్ తీగల తెగిపడి ఈ ప్రమాదం జరిగిందని చనిపోయిన గేదె విలువ దాదాపు రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం బాధిత రైతు కృష్ణయ్యను ఆదుకోవాలని చింతకుంట గ్రామస్తులు కోరారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి పెద్ద బాలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ గుండ్రాతి గణేష్ గౌడ్ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి ఆదేశానుసారం 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతల చెన్నయ్య రామకృష్ణ జోగు ఎలిసా డోలు వెంకటయ్య ఎరుకల పెద్ద వెంకటయ్య చిన్న వెంకటయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ తెలంగాణలో రజాకారుల పాలనే

## ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక దాడిపై అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 07): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఒక వర్గం హిందువులపై దాడులకు దిగుతుందని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బి.యన్.రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రం గూడ కు చెందిన సభావత్ రాజు నాయక్ ను నిమ్స్ ఆస్పత్రిలో అందెల శ్రీరాములు యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... మూక దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక వర్గం అటవీక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక ఉప్పల్ చెంగిచెర్లలో హోలీ పండుగలో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు గర్భిణీలు చిన్నారులపై మైనార్టీ వర్గం దాడులను అందేలా శ్రీరాములు గుర్తు చేసుకున్నారు. మంచిర్యాలలో హనుమాన్ మాల ధర్నాలో ఉన్న చిన్నారిని బడిలోనికి రానివ్వలేదని అన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి భారత రాష్ట్ర సమితి రజాకారుల పాలన కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. హిందువులంతా తిరగబడి అల్లరి మూకలను తరిమి కొడతామని హెచ్చరించారు. బాధిత రాజు కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను ఓదార్చారు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అందులో ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం ఆసుపత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి గుర్రం గూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుల బంధువులు ఉన్నారు.

# కందుకూరులో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 07): ఒకవైపు ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్న వేళా బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలతో కందుకూరులో బీఆర్ఎస్ శ్రేణులు ఖాళీ అవుతున్నారు. మంగళవారం జబ్బార్ గూడ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ యాచారం సుగుణమ్మ, పెద్దమ్మ తండ ఉప సర్పంచ్ రేఖ్యా నాయక్ సుమారు 20 మంది బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గుమ్మడ వెల్లి తండ నుండి 20 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధన్నారం గ్రామం నుండి తెలంగాణ ఉద్యమకారుడు ,శ్రీనివాస్ ముచర్ల గ్రామం నుండి 25 మంది కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మ రెడ్డి సమక్షంలో కందుకూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలోబీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి పార్టీలో యాచారం సుధాకర్,లక్ష్మణ్ నాయక్,కుమార్ నాయక్,సభవత్ గోపాల్ నాయక్, శ్రీకాంత్ నాయక్, సాయి నాయక్, శివ నాయక్, రామవత్ సంతోష్ నాయక్,నితిన్ నాయక్ , శ్రీధర్ నాయక్,రవి నాయక్,కేతావత్ హరి నాయక్, తేజ కిరణ్ నాయక్, విజయ్ నాయక్, రాు నాయక్, వెంకటేష్ నాయక్,రాకేష్ నాయక్, దినేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్, మాజీ మండల అధ్యక్షులు సభవత్ కృాఎష్ణ నాయక్,వైస్ ఎంపీపీ శమంతా ప్రాకర్ రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి, ఇంజమూరి రాంచంద్రరెడ్డి, మీడుదల శేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సత్తినేని వెంకట్రామ్ రెడ్డి,కో –ఆప్షన్ మెంబెర్ సులేమాన్,అనేగౌని పాండు గౌడ్, లచ్య నాయక్, అందుగుల సత్యనారాయణ ,మాజీ ఉప సర్పంచ్ ఏకుల మహేందర్,ఎగ్గిడి జగదీశ్,కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కాత్రవత్ రాంలాల్, ఉండేలా కిరణ్ కుమార్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలను పార్టీ శ్రేణులంతా స్వాగతించాలి

## నేటి సాయంత్రం 6గంటలకు మాడ్గులకు రానున్న వెన్నెల : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ప్రజా యుద్ధనౌక దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల బుధవారం సాయంత్రం మాడ్గుల మండల కేంద్రానికి రానున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గులలో వెన్నెల పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరిస్తున్నట్లు తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంగా సాగించిన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్‌లు కాంగ్రెస్‌పై బురదజల్లజూస్తున్నా ప్రజలు వారి మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు అమలవుతుండగా ఉమ్మడి జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిందని, జూన్ 4 అనంతరం కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన హామీలతో పాటు గ్యారెంటీ పథకాలు అమలవుతాయని బికెఆర్ వివరించారు. బుధవారం మాడ్గుల మండల కేంద్రానికి విచ్చేస్తున్న గద్దర్ కుమార్తె వెన్నెలకు స్వాగతం పలికి కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాళ్ళు, కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ కమిటీలన్ని తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 07): తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సూరసాని సురేందర్ రెడ్డిలు కోరారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మంగళవారం అగర్మియగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పరిచిన బీఆర్ఎస్ పార్టీ కే ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 3 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేక వచ్చిందని, కరెంట్ కోతలు ప్రారంభం అయ్యాయి, 6 గ్యారంటీల అమలులో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి,మాజీ ఉపసర్పంచులు కొండల్ రెడ్డి,హబీబ్,దర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీసీల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్

శ్రీరామ కాలనీలోఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 07):బీసీల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామకాలనీ 18వ వార్డు ఇన్చార్జి గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాజకీయాలకతీతంగా బీసీలు ఏకమై చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీ ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీజేపీలు చేసే కుట్రలను శ్రీరామ కాలనీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కాలనీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్, సాయి,శివ, హనుమంతు,వనజ,నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### నంది వనపర్తిలో సొంతగూటికి చేరుకున్న బిజెపి సీనియర్ నాయకులు

ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి కార్ రమేష్



యాచారం మేజర్ ( న్యూస్ మే 07): మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో సొంత గూటికి చేరుకున్న బీజేపీ సీనియర్ నాయకులు నారెట్ల లక్ష్మారెడ్డి. రాచర్ల రవీందర్. ముకుందం గారి మోహన్ రెడ్డి. పోలోజ్ రవీంద్రచారి. ముక్తాల్ గణేష్. ముక్తాల్ వెంకటేష్ .ఓరుగంటి వెంకటేష్. ఓరుగంటి కృాఎష్ణ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరిక ర్ రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాదు.. దోమలగూడలో బూర నర్సయ్య గౌడ్ నివాసములో బిజెపి పార్టీలో చేరారు. వారికి శాలువ కప్పి ఆహ్వానించి స్వాగతం పలుకారు. మంగళవారం అనంతరం రాచర్ల రవీందర్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీలో చేరినందుకు భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలువు కోసం కృాఎషి చేస్తామని అన్నారు. నంది వనపర్తి లో బిజెపిని పూర్వ వైభవం తీసుకొస్తామని అభ్యర్థితో మాట్లాడారు. దేశంలో మూడవసారి నరేంద్ర మోడీ గెలువు కోసం కృాఎషి చేస్తానని చెప్పారు. నంది వనపర్తి గ్రామాన్ని స్థానిక సంస్థల్లో సర్పంచ్ ఎంపీటీసీ కైవాసం చేసుకోవడానికి బిజెపి నాయకులు. కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అభ్యర్థికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారెట్ల వెంకటరెడ్డి. పాండరి. బ్రహ్మచారి. మాజీ సర్పంచ్ విజయ్ కుమార్. వంగూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు

● చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరాలి ● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (మే 07)ః మండలం పరిధిలోని, యాలాల, రాఘవపూర్ పలు గ్రామలలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు నయా జోష్ నింపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఈవీఎం మిషన్ లో 1వ నంబర్ మీద నొక్కి కారు గుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన



హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినతీరును వివరిస్తూ కాంగ్రెస్ బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ మొదటి వరుసలో 1వ క్రమసంఖ్య కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలకు వివరించారు.

గత కెసిఆర్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రైతులకు ప్రజలకు అమలుచేసిన రైతుబంధు 24గంటల కరెంటు, కల్యాణలక్ష్మి,షాదీముబారక్ ఇంటింటికి మంచినీరు రైతుల ధాన్యం కొనుగోలు కేసీఆర్ కిట్టు, పెన్షన్లు, ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కనీసం గత కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించిన పథకాలను కూడా అమలు చెయ్యట్లేదు కాబట్టి కాంగ్రెస్ బీజేపీ లను నమ్మి మళ్ళీ మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ నర్సిములు, యాలాల నాగారం పండు గౌడ్, సీనియర్ నాయకులు బస్వరాజ్, కొప్పుల యాదప్ప, మలిగేరి నరసింహులు, శ్రీధర్, ప్రభాకర్, కొత్త శ్రీనివాస్, అశోక్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాకొండ దళితవాడలో త్రాగునిటీ సమస్య వెంటనే పరిష్కరించాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



దోమ, మేజర్న్యూస్ (మే 07)ః దోమ మండలపరిధిలో ని రాకొండ గ్రామంలోని దళిత వాడాలో గత నెలలు రోజుల నుండి త్రాగునిటీ సమస్యతో దళితులు బాధపడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు, ఎహ్. సత్యయ్య, కార్యదర్శి,రఘురాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాకొండ గ్రామంలో పైన ఉన్న దళిత వాడాలో గత రెండు నెలలుగా త్రాగునీరు లేక దళితులు ఇబ్బందులకు గురౌతున్నారు. పొద్దున్న పూట అరకొర వచ్చే మిషన్ భగీరథ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి రవి కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదుఅన్ని .దళిత వాడపై దళితులపై పంచాయితీ కార్యదర్శి వివక్ష చూపుతున్నాడని అన్నారు. అక్కడ పాడైపోయిన బోరు బాగుచేయ్యమంటే గ్రామపంచాయితీలో డబ్బులు మీకే ఇస్తా మిరే రిపేర్ చేయించుకోండి అని హేళనగా మాట్లాడుతారని అన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి దళిత వాడాలోని త్రాగునిటీ సమస్య పరిష్కరించాలని లేకపోతే పంచాయితీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండి . శ్రీనివాస్,పెద్ద శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

చేవెళ్ల గడ్డపై రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

యాలాల్, మేజర్న్యూస్ (మే 07)ః తాండూరు పట్టణంలో యాలాల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో యాలాల మండలం నుంచి వివిధ గ్రామలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మే 13న జరిగే కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని చేవెళ్ల గడ్డపై భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు పథకలు అమలు చేస్తున్న అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి ఫలాలను చూసిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్వనాథ్ పూర్ మాజీ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ శరణప్ప, బసిర్మియాతండా, నుంచి చందర్ నాయక్, రతన్ నాయక్, బొమ్మ్ల నాయక్ తండా నుంచి రవి నాయక్ భోజ్యా నాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు, మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, గురురాజ్ జోషి, హన్మంత్ ముదిరాజ్, యువ నాయకుడు శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశం సుభిక్షంగా ఉంటుంది

భాజపా యువమోర్చ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 07)ః భారతదేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలన మళ్ళీ రావాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం కోసం, దేశ ఉజ్వళ భవిష్యత్తు కోసం అలుపెరగక, నిస్వార్థంగా సేవలందిస్తున్న నరేంద్ర మోడీ పాలన అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. మోడీ పరిపాలనా భారత్ ఎన్నో సంక్లిష్ట స్థితిగతులను అధిగమించి శక్తి వంతంగా మారుతోందని అన్నారు.భావి తరాలు భాగుపడాలన్నా, అభివృద్ధి చెందిన దేశంగా దేశం కీర్తి గడించాలన్నా మోడీ నాయకత్వం తప్పనిసరన్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో మరింత మట్టిగరుస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయ కర్త రాస వెంకటేష్, పార్టీ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి, గీత రామ్, రాము యాదవ్ తో పాటు కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్, బడెంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (మే 07)ః దోమ మండలపరిధిలో ని మోత్కూర్, బడేంపల్లి గ్రామాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 యేండ్లు అధికారంలో ఉండి మోడీ, కెసిఆర్ ఇద్దరు మనల్ని సర్వనాశనం చేశారన్నారు. పేదల బతుకులు మారాలని తీసుకువొచ్చిన రిజర్వేషన్ తీసివేయటానికి బీజేపీ కంకణం కట్టుకుందన్నారు. దేశ సంపదను కొల్లాగొట్టి 50 మంది దనికులకు కట్టబెట్టి పేదల జీవితాలను నాశనం చేయటానికి శత విధాలా ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు సోనియా గాంధీ నాయకత్వంలో అందరికి ఇండ్లు ఇచ్చామని ఇప్పుడు గ్రామాలలో పేదలు పని చేస్తున్న ఉపాది హామీ పథకాన్ని తెచ్చామని, ఇప్పుడు మళ్లీ అందరికి ఇండ్లు ఇస్తామని, గ్యాస్ సిలిండర్ 500లకు ఇస్తున్నామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్ ఇస్తున్నామని, ఆగస్టు 15తారీకు రైతులకు 2లక్షల రూపాయల రుణమాపి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ఎంపిటీసీ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదవారెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఆనంద్, షబ్బీర్, అంతి రెడ్డి, వెంకట్ నాయక్, శాంతకుమార్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్య గౌడ్, బడేంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజు, ప్రేమ్ సింగ్, వెంకట్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.



# రాగిడి గెలుపు తథ్యం

● కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ● పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో గడపగడపకు జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 07)ః మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు తథ్యంమని పీర్జాదిగూడ 25 వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని కారుగుర్తుకు ఓటు వేసి అత్యదిక మేజారీటీతో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను ఓట్లను అభ్యర్థించారు.డివిజన్ కార్యాకర్తలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అక్రమాలకు చెక్ చెప్పేందుకు జిల్లా ప్రజలు సి విజిల్ యాప్ ఉపయోగించాలి

### -ఫిర్యాదుదారుడి గుర్తింపు గోప్యంగా ఉంచుతాము -జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్



నారాయణ పెట్ టౌన్ , మేజర్ న్యూస్: పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సమయంలో జిల్లా ప్రజలు ' సి విజిల్' యాప్‌ను ఉపయోగించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగితే ప్రజలు యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, ఈ యాప్‌ను ఎన్నికల కమిషన్ 5 సంవత్సరాల క్రితం 2019లో ప్రారంభిం చింది. ఎన్నికల్లో అక్రమాలను నిరోధిం చేందుకు ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను రూపొం దించింది. ఈ యాప్ సహాయంతో ఓటర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్ అందరు ఆండ్రాయిడ్ .. ఐఓఎస్ వినియోగదారుల కోసం సిద్ధం చేశారు. యాప్‌పై ఫిర్యాదు చేయడానికి, వినియోగదారు స్మార్ట్‌ఫోన్ కెమెరా.. జిపిఎస్ కి యాక్సెస్ కలిగి ఉండాలి. ఎన్నికల సంఘం ఈ యాప్‌ను గత ఐదు సంవత్సరాలుగా అన్ని రకాల ఎన్నికల్లో ఉపయోగిస్తోంది తెలియజేశారు. సి-విజిల్ ఎన్నికలను పారదర్శకంగా చేస్తుందని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన రాష్ట్రం. అక్కడి ప్రజలు ఈ యాప్‌ను ఉపయోగించుకోవచ్చని.ఎన్నికల కమిషన్ ప్రకారం, ఎన్నికల తేదీలను ప్రకటించినప్పటి నుండి ఓటింగ్ ముగిసే వరకు, ఎవరైనా తన ఫిర్యాదును సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు పంపవచ్చు.ప్రవర్తనా నియమావళి సమయంలో, నాయకుల తరపున ఎలాంటి అక్రమ పత్రాల పంపిణీ, అవినీతి.. వివాదాస్పద ప్రకటనలు ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ఎస్పీ అన్నారు సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదుదారుడు అప్‌లోడ్ చేసిన ఏదైనా వీడియో లేదా ఫోటో 5 నిమిషాల్లో స్థానిక ఎన్నికల అధికారికి చేరిపోతుంది. ఫిర్యాదు సరైనదైతే, ఆ సమస్య 100 నిమిషాల్లో పరిష్కరించే అవకాశం ఉంది. మే 2019లో కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ యాప్ మొదటిసారి ఉపయోగించచారు. అప్పటి నుంచి ఎన్నికల్లో ఈ యాప్‌ను నిరంతరం ఉపయోగిస్తున్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఎవరికైనా ఫిర్యాదు చేయాలనుకునే వారు. వారు ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, మీరు నమోదు చేసుకోవాలి. దీని కోసం, ఫిర్యాదుదారు పేరు, చిరునామా, రాష్ట్రం, జిల్లా, అసెంబ్లీ, పిన్‌కోడ్ వివరాలను ఇవ్వాలి. ఇది ఓటిపి సహాయంతో ధృవీకరించబడుతుంది. ఇప్పుడు ఫిర్యాదు చేయడానికి ఫోటో లేదా కెమెరాను ఎంచుకోండి. ఫిర్యాదుదారు యాప్‌లో గరిష్టంగా 2 నిమిషాల వీడియోను అప్‌లోడ్ చేయవచ్చు. ఫోటోలు.. వీడియోలకు సంబంధించిన వివరాల కోసం ఒక బాక్స్ కూడా అందుబాటులో ఉంది, వాటి గురించి రాయవచ్చు. ఎలక్షన్ కమిషన్ ప్రకారం, అప్‌లోడ్ చేసే ఫోటో లేదా వీడియో, ఆ స్థలం ఎక్కడుందో కూడా తెలుస్తుంది. ఫోటో లేదా వీడియోను అప్‌లోడ్ చేసిన తర్వాత, వినియోగదారుకు ప్రత్యేకమైన ఐడి లభిస్తుంది. దీని ద్వారా పోలీసు అధికారులు మొబైల్‌లోనే ఫాలోఅప్‌ని ట్రాక్ చేయవచ్చు. ఫిర్యాదుదారుడి గుర్తింపు గోప్యంగా ఉంచుతాము. అయితే, మీరు యాప్‌లో ముందుగా రికార్డ్ చేసిన వీడియోలు లేదా ఫోటోలను అప్‌లోడ్ చేయలేరు. ఇది మాత్రమే కాదు, యాప్ నుండి రికార్డ్ చేయసిన వీడియోలు లేదా ఫోటోలు ఫోన్ గ్యాలరీలో సేవ్ అవ్వవు అన్నారు. ఎన్నికల వేళ ఎవరైనా డబ్బులు , మద్యం, బహుమతులు పంపిణి చేస్తూ ఓట్లకోసం ప్రజలకు ప్రలోభాలకు గురి చేస్తే జిల్లా ప్రజలు ఈ యాప్ ను ఉపయోగించలని పిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.

## మీ ఫోన్ లోనే ఆన్లైన్ ద్వారా ఈజీగా ఓటింగ్ స్లిప్పు డౌన్ లోడ్ చేసుకోవచ్చు

### -జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్: దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణలో ఎంపీ ఎన్నికల పోరు మే 13న జరగనుంది. ఈ నేపథ్యంలో ఓటు హక్కు ఉన్నవారు ఓటింగ్ స్లిప్లను ఆన్లైన్లో పొందాలంటే ఓటింగ్ స్లిప్పు కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) జారీ చేస్తుంది. ఇందులో ఓటరు పేరు, వయసు, లింగం, అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ బూత్ నంబరు, పోలింగ్ తేదీ, సమయం తదితర వివరాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష తెలియజేశారు. అయితే ఈ ఓటింగ్ స్లిప్లను ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు ఇలా ఎవరో ఒకరు ఎన్నికల సమయంలో ఓటర్లకు అందిస్తారని కొందరు ఎన్నికలప్పుడు హడావుడిగా ఓటేయడానికి వచ్చిన ఈ ఓటింగ్ స్లిప్లను అందుకోలేక పోయినవారు. అప్పుడు మీ ఫోన్లోనే ఆన్లైన్ ద్వారా ఈజీగా ఓటింగ్ స్లిప్పు డౌన్ లోడ్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ గారు సూచించారు మొదట ప్లే స్టోర్ లేదా యాపిల్ స్టోర్లో 'ఓటర్ హెల్ప్ లైన్' అనే యాప్పు డౌన్లోడ్ చేసుకోవాలి.ఆ తర్వాత ఈ-ఎపిక్ అనే ఆప్షన్పై క్లిక్ చెయ్యాలి.అనంతరం మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, పాస్వర్డ్ ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వండి. తర్వాత ఓటర్ ఐడీ కార్డులో ఉన్న ఎపిక్ నంబర్ను ఎంటర్ చేయండి.అనంతరం ఓటింగ్ స్లిప్పు తీసుకోవడానికి మరోసారి ఓటీపీను ఎంటర్ చేయండి. యాప్ ద్వారానే కాకుండా వెబ్సైట్ను ఉపయోగించి కూడా ఓటింగ్ స్లిప్పు ఈ విధంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు %జశీవతీం. వ ఆఱ. ఙ్ర శీజ. ఱఅ% అనే వైబ్సైట్ను సందర్శించి .ఆపై మీ రిజిస్టర్డ్ ఫోన్ నంబర్, పాస్వర్డ్ను ఎంటర్ చేయండి. ఆ తర్వాత ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అవ్వండి. అనంతరం డౌన్లోడ్ ఈ-ఎపిక్ ఆప్షన్ పై క్లిక్ చెయ్యండి.ఆపై ఓటరు ఐడీలో ఉండే ఈ-ఎపిక్ నంబర్ నిఎంటర్ చేయండి.ఈ ప్రాసెస్ పూర్తయిన తర్వాత ఈ-ఎపిక్ డౌన్లోడ్ అవుతుంది. డిజిటల్ ఫార్మాట్‌లో ఓటర్లు తమ గుర్తింపు సమాచారాన్ని భద్రపర్చుకునే అత్యుత్తమ ప్రత్యామ్నాయం ఈ-ఎపిక్ కార్డు. దీని పీడీఎఫ్ ఫోన్లో ఉంటే ఓటరు గుర్తింపు కార్డు ప్రింట్‌ను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. మన ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ వంటి వివరాలు కూడా ఓటరు ఐడీతో అటాచ్ కావడానికి దోహదం చేస్తున్న అత్యుత్తమ మార్గం ఈ-ఎపిక్ కార్డు అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.



## అచ్చంపేటలో కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు - హెలిఫ్యాడ్ స్థల పరిశీలన




అచ్చంపేట మేజర్ న్యూస్ (మే 7): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో నిర్వహించే కేటీఆర్ షోను విజయవంతం చేద్దామని నాగర్ కర్నూలు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %డ% అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు పార్టీ శ్రేణులకు, అభిమానులకు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో కేటీఆర్ రాక కోసం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండల మరియు గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్, యువకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం రోజు మధ్యాహ్నం 03:00 గంటల వరకు అచ్చంపేట పట్టణానికి చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ రమేష్ రావు, మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, నాయకులు కుత్బుద్దీన్, రవీందర్, కొర్ర వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో భారీ నగదు సీజ్



కృష్ణ మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్ల నేపథ్యంలో మంగళవారం 16 లక్షల 47 వేలు 100 రూపాయల భారీ నగదును పోలీసులు సీజ్ చేశారు.మండల పరిధిలోని 150 జాతీయ రహదారి కర్ణాటక సరిహద్దు చేగుంట చెక్ పోస్ట్ వద్ద పోలీస్ బృందం, సాయుధ బలగాలు, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్,ఎఫ్ఎస్టి బృందం వాహనాల తనిఖీల్లు చేపట్టారు. ఆ చెకింగ్ లో రైయిచూర్ నుంచి వస్తున్న మహమ్మద్ హుస్సేన్ తండ్రి మొహమ్మద్ సాదీక్ చెందిన వాహనం తనిఖీ చేయగా ఏలాంటి ఆధారాలు, రసీదులు లేకుండా 16 లక్షల 47 వేలు 100 రూపాయలు తీసుకెళ్తుండగా గుర్తించి ఆ నగదును స్వాధీనం చేసుకున్ని ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కి పంపించిన్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## రాజోలిలో పోలీసు కవాతు



వడ్డేపల్లి రాజోలి మేజర్ న్యూస్ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజోలి పట్టణ కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు రూట్ మార్చ్ నిర్వహించచడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకునే పరిస్థితిని కల్పించచడంలో భాగంగా ఈ కవాతు నిర్వహించచడమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజోలి ఎస్సై జగదీష్ , పోలీసులు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## వాల్మీకి గుడి నిర్మాణం కొరకు చెక్కు పంపిణీ



ఎర్రవల్లి మేజర్ న్యూస్ :జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామం శ్రీమతి పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్. పోతురాజ్ సోమనాద్రి మంగళవారం గద్వాల్ మండలం బసల చెరువు గ్రామస్తులకి వాల్మీకి గుడి కోసం రు.10016 రూపాయలు చెక్ ఇవ్వడం జరిగింది. వీరి వెంట, జాకీర్, బంకు బీసన్న, కె ఎర్రన్న, కె లక్ష్మన్న,బి హనుమంతు, టి పెద్ద బుచ్చన్న, జి బండ్లన్న, కె శాలన్న, జి నాగన్న, పాల్గొన్నారు.